సాక్షి
చిత్తూరు
ఆదివారం । 3 । ఆగస్టు । 2025



సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ దాడుల నేపథ్యంలో బ్యాంకర్లు అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. - 8లో



మొగిలిలో కుంకీ ఏనుగులు

పలమనేరు మండలంలోని మొసలిమడుగులోని ఎలిఫెంట్ క్యాంపులోని కుంకీ ఏనుగులను మొగిలి గ్రామానికి తీసుకొచ్చారు. - 8లో



అదనపు పోలింగ్ కేంద్రాలు..

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్వో తెలిపారు. - 8లో

న్యూస్‌రీల్

పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగం కమిటీ నియామకం

తిరుపతి మంగళం : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అనుబంధ విభాగాల్లో పలువురిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా ఎ. కిషోర్‌కుమార్‌రెడ్డి (పూతలపట్టు), పి.సందీప్‌రెడ్డి(సత్యవేడు), ఎం.మధుసూదన్‌రెడ్డి(పుంగనూరు), టి.మల్లికార్జునగౌడ్(శ్రీకాళహస్తి), క్రిస్టియన్, మైనార్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆర్.నందకుమార్(చిత్తూరు), చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కె.ఇ.అయ్యప్పన్(నగిరి)కి చెందిన వారు నియమితులయ్యారు.

ఈవీఎం గోదాంలపై నిఘా



గోదాం తనిఖీల్లో పాల్గొన్న డీఆర్వో, రాజకీయ పార్టీల ప్రతినిధులు

చిత్తూరు కలెక్టరేట్ : ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్ట భద్రత ఉండాలని డీఆర్వో మోహన్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. 24 గంటల పాటు నిఘా ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణను పరిశీలించాలన్నారు. హమాలీల సహాయంతో గోడౌన్‌లోని సామగ్రిని పటిష్టంగా భద్రపరచాలని తెలిపారు. కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉదయ్, అట్లూరి శ్రీనివాసులు, సురేంద్ర కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

బళ్లారి రాఘవ సేవలు చిరస్మరణీయం



బళ్లారి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎస్పీ

చిత్తూరు అర్బన్ : ప్రముఖ నాటక రచయిత, నటుడు, సంఘ సేవకులు బళ్లారి రాఘవ నాటక రంగానికి విశేషంగా కృషి చేశారని ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో శనివారం బళ్లారి రాఘవ 145వ జయంతిని జరుపుకున్నారు. ఎస్పీతో పాటు పోలీసు అధికారులు బళ్లారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ బళ్లారి నాటక రంగానికి, సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీఎస్పీలు మహబూబ్ బాష, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బోధపడదా?

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి దూరం పెట్టాలని ఆందోళన చేపట్టారు. పాఠాలు బోధించకుండా అనవసర పనులను పెట్టి పేద పిల్లలను చదువులకు దూరం చేయొద్దని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ధర్నాకు దిగింది. బదిలీలు ముగిసి 45 రోజులు అవుతున్నా ఇంకా వేతనాలు విడుదల చేయకపోవడంపై టీచర్లు మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు.

- కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో సంఘ నేతల ఆందోళన
- బోధనేతర పనులకు దూరం పెట్టాలని డిమాండ్
- పెండింగ్ బకాయిలు చెల్లించాలని నిరసన
- ధర్నాలో పాల్గొన్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఫ్యాప్టో సంఘ నాయకులు



చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని ఫ్యాప్టో (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరోత్తమరెడ్డి డిమాండ్ చేశారు. ఆ సంఘ నాయకులు శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో డిమాండ్ల పరిష్కారానికి గెజిటెడ్ హోదా కలిగిన ఎంఈవోలు సైతం పాల్గొన్నారు. నరోత్తమరెడ్డి మాట్లాడుతూ.. టీచర్లకు పాఠాలు చెప్పేందుకు అవకాశం కల్పించాలన్నారు. బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. 'పిల్లలు బడికి వచ్చేది చదువు నేర్చుకోవడానికి.. టీచర్లు చదువు నేర్పేవారు' ఇది ఒకప్పటి సంగతి... నేడు 'పిల్లలు బడికి వచ్చేది, మధ్యాహ్న భోజనం, దుస్తులు, కోడిగుడ్లు, చిక్కి, రాగి జావ కోసం మాత్రమే అన్నట్టు... టీచర్లు ఇవి పిల్లలకు అందించి ప్రభుత్వానికి లెక్క చెప్పేవారు' అనే విధంగా ఉందని విమర్శించారు. అదే విధంగా టీచర్లను ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలను అమలు చేసే విధంగా వాడుకుంటూ మిగిలిన సమయంలో పాఠాలు చెప్పే అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఇలాంటి ధోరణి పేద విద్యార్థుల అభివృద్ధికి ఎంతో ప్రమాదకరమన్నారు. టీచర్లను బోధనేతర పనులకు దూరం పెట్టి పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

హామీల అమలులో అలసత్వం సరికాదు

కూటమి ప్రభుత్వం టీచర్లు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం వహించడం సరికాదని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ డిమాండ్ చేశారు. కరోనా సమయంలో మృతి చెందిన స్థానిక సంస్థల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబీకులకు ఇప్పటికీ కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం దారుణమన్నారు. స్థానిక సంస్థల్లో ఖాళీలు లేవనే సాకు చూపించి కాలయాపన చేయడం అన్యాయమని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వన్ టైం సెటిల్‌మెంట్ రూపంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండల విద్యాశాఖ అధికారుల బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు.

ఈహెచ్‌ఎస్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈహెచ్‌ఎస్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల విషయంలో నిత్యం ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. మున్సిపల్ టీచర్ల జీపీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అంతర జిల్లాల బదిలీలు చేపట్టాలి

ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ మాట్లాడుతూ.. అంతర్ జిల్లా బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. సూపర్ న్యూమరి పోస్టులను సృష్టించి గ్రేడ్-2 పండింట్‌లు, పీఈటీలకు ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమంను సమాంతరంగా అమలు చేయాలన్నారు.

బదిలీలు ముగిసినా జీతాలేవీ?

చైర్మన్ మణిగండన్ మాట్లాడుతూ.. బదిలీలు జరిగి 45 రోజులు ముగిసినప్పటికీ ఇప్పటి వరకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. చాలా పాఠశాలల్లో ఇప్పటికీ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అవసరమైన టీచర్లు లేక పేద విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో 72,73,74 జీవోలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా గాలికొదిలేయడం దారుణమన్నారు. 11వ పీఆర్‌సీ గడువు ముగిసి 2 ఏళ్లు పూర్తి అయినా 12 వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



డీఆర్వో మోహన్ కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో సంఘ నాయకులు

ఏకపక్షంగా నిర్ణయాలు

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ మాట్లాడుతూ ఎంఈవో-1 పోస్టులను ఉమ్మడి సీనియార్టీ ప్రకారం అమలు చేయకుండా ఏకపక్షంగా ప్రభుత్వ యాజమాన్యాలకే అమలు చేయడం దారుణమన్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ లేవని చెప్పారు. ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

సీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు సమీర్ మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్‌ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు, టీచర్లకు పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను, 11 వ పీఆర్‌సీ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం టీచర్లకు ఇచ్చిన హామీలను, డిమాండ్‌లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ఫ్యాప్టో నాయకులు హెచ్చరించారు. అనంతరం డీఆర్వో మోహన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఫ్యాప్టో సెక్రెటరీ మునీర్ అహ్మద్, కో చైర్మన్లు అరుస్‌కుమార్, రామమూర్తి, నాయకులు దక్షిణామూర్తి, సోమశేఖర్‌నాయుడు, కిరణ్, సురేష్, పలు ప్రాంతాల టీచర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలతో పార్టీకి నష్టం

- నగరి ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- టీడీపీ నాయకుడు రామానుజం చలపతి ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న రామానుజం చలపతి

చిత్తూరు రూరల్ (కాణిపాకం) : నగరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి, అక్రమాలతో పార్టీ పరువు పోతోందని టీడీపీ నాయకులు రామానుజం చలపతి పేర్కొన్నారు. చిత్తూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. నగరిలో విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, రేషన్, ఎర్ర చందనం, ఇసుక దందాలు చేసే వ్యక్తులకే పిలిచి టీడీపీలో పదవులు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే ద్వారానే ఈ దందా జరుగుతోందన్నారు. అయినా జిల్లాలోని పార్టీ పెద్దలంతా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంత వరకు ఎమ్మెల్యే పసుపు చొక్కా తొడగలేదన్నారు. బీసీలను పక్కన పెట్టి రాజకీయం చేస్తున్నారన్నారు. సుపరిపాలన కరపత్రాలు కూడా పార్టీ శ్రేణులకు చేరని పరిస్థితి ఉందన్నారు. కేవలం ఎంపీ, ఎమ్మెల్యేలు టీ, కాఫీలకు మాత్రమే కలుస్తున్నారన్నారు. ప్రజల్లోకి రావడానికి మాత్రం ప్రొటోకాల్ అడ్డం వస్తోందన్నారు. ఎంపీ నగరి నియోజకవర్గంలోని రాకూడదని ఎమ్మెల్యే హుకుం జారీ చేసినట్లు తెలిసిందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పుడు పార్టీకి వ్యతిరేకంగా ప్రెస్‌మీట్‌లు పెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నారని, పార్టీ నమ్ముకుని తాము జీవించడం లేదన్నారు. కాగా ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి బెయిల్ రావాలంటూ అజ్మీర్ దర్గాలో ప్రార్థనలు



ప్రార్థన చేసేందుకు వెళ్తున్న సద్దాం

చౌడేపల్లె : అక్రమ కేసులో కుట్ర పూరితంగా రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని జైలుకు పంపారని త్వరగా బెయిల్ ఇవ్వడంతో పాటు అక్రమ కేసు నుంచి కడిగిన ముత్యంలా మిథున్‌రెడ్డి బయటకు రావాలని అజ్మీర్ షరీఫ్ దర్గాలో చౌడేపల్లె మైనార్టీ నేత సద్దాం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం దర్గాలో బాబా మజ్జార్‌కు చాదర్‌ను కప్పి మతపెద్దల చేత దువ్వా చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు మానుకొనేలా కూటమి పాలకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి చర్యలు

– డీఐఈవోగా బాధ్యతలు స్వీకరించిన రఘుపతి



డీఐఈవోను సత్కరిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు నూతన ఇంటర్మీడియట్ డీఐఈవో రఘుపతి అన్నారు. తిరుపతి జిల్లా వరదయ్యపాళ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఆయనకు చిత్తూరు డీఐఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. నూతనంగా నియమితులైన ఆయన శనివారం పీసీఆర్ ప్రభుత్వ కళాశాలలోని ఇంటర్మీడియట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది కంటే ఈ విద్యాసంవత్సరం అడ్మిషన్ల పెంపునకు చర్యలు చేపడుతామన్నారు. రాష్ట్ర స్థాయిలో చిత్తూరు జిల్లాను అగ్రగామిగా ఉంచేందుకు తమ వంతు చర్యలు చేపడుతామన్నారు.

ప్రైవేట్ కళాశాలలు నిబంధనలు పాటించాల్సిందే

జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలు కచ్చితంగా బోర్డు నిబంధనలను పాటించాల్సిందేనని నూతన డీఐఈవో రఘుపతి హెచ్చరించారు. నిబంధనలను అమలు చేయని కళాశాలలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. నిబంధనలను అమలు చేయకుండా విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. నూతన డీఐఈవోను చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ దయానందరాజు, సయ్యద్ మౌలా, హేమలత, శరత్‌చంద్ర, తదితరులు సత్కరించారు. అనంతరం పలువురు ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్స్ డీఐఈవోను కలిశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోషియేషన్ రాష్ట్ర నాయకులు రవికుమార్, నాన్ టీచింగ్ అసోషియేషన్ అధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజాభిమానం ఆపలేరు

- పెద్దిరెడ్డి గన్‌మన్‌ను అకారణంగా సస్పెన్షన్ చేశారు
- మరి అవినీతి పోలీసులపై చర్యలేవీ?
- జిల్లా జైలులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ములాఖత్ అయిన భూమన కరుణాకరరెడ్డి, నారాయణస్వామి, విజయానందరెడ్డి
- కట్టమంచి చెరువులో ఇసుక అక్రమ తవ్వకాల పరిశీలన



విలపిస్తున్న కార్యకర్తల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న కరుణాకర రెడ్డి, నారాయణస్వామి, విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్ : బంగారుపాళ్యంలో మామిడి రైతుల పరామర్శకు అధినేత జగనన్న వచ్చినప్పుడు ఓ పత్రికా ఫొటోగ్రాఫర్‌పై దాడి చేశారని, విజయానందరెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలో కేక్ కట్ చేశారని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను జిల్లా జైలులో పెట్టారు. వీరిని శనివారం తిరుపతి, చిత్తూరు జిల్లాల పార్టీ అధ్యక్షుడు కరుణాకరరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జైలులో పార్టీ నాయకులు ఆను, కార్యకర్తలు చక్రవర్తి, వినోద్, మోహన్, అబ్దుల్, రాజేష్, అరుణ్, సతీష్, అల్తాఫ్, రఘుతో ములాఖత్ అయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు నాయకులను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. వారిని ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడారు. బంగారుపాళ్యం ఘటనలో చక్రవర్తిని జులై 10న అరెస్టు చేసి 13న కోర్టులో ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. 13నే అదుపులో తీసుకున్నట్లు కోర్టులో చెప్పాలని పోలీసులు అతడిపై ఒత్తిడి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. విజయానందరెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారని తమ పార్టీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడి చేసి ఇళ్లు ధ్వంసం చేసి కేసులు పెట్టి జైలులో పెట్టారన్నారు. విజయానందరెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి అణచివేసేందుకు అధికార పార్టీ ఇలా కుట్ర పన్నుతోందన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం కూటమి నాయకులకు నచ్చడం లేదన్నారు. మానసికంగా వేధించడానికి ఇలాంటి అక్రమ కేసులు పెట్టించారన్నారు. కార్యకర్తల విచారణలో విజయానందరెడ్డి దాడి చేయించారని బాధితుల వద్ద తప్పుడు వాంగ్మూలం తీసుకోవాలని పోలీసులు ప్రయత్నించారని ఆరోపించారు.

అవినీతి పోలీసులపై చర్యలేవీ?

చంద్రబాబుకు అనుకూల పత్రికలో చిత్తూరు పోలీసుల అవినీతిపై కథనం వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బంగారుపాళ్యం టోల్‌గేటు వద్ద పోలీసులు ప్రైవేటు సైన్యంతో దారి దోపిడీ ముఠా అని పెట్టారని అభియోగించారు. వారు ఇచ్చిన సమాచారంతో వీరు గుట్కా, నిషేధిత పదార్థాల నిర్వాహకుల నుంచి లక్షలు దోచుకుంటున్నారన్నారు. అక్రమదారుల నుంచి లక్షలు దోచుకుంటున్నట్లు పత్రికల్లో వస్తున్న వాటిపై ఎస్పీ కఠినంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి చేయి బాగాలేకపోతే ఆయన బ్యాగ్ మోసినందుకు గన్‌మన్‌ను సస్పెండ్ చేసిన విషయం గుర్తు చేశారు. స్మగ్లర్లతో బేరాలు చేసుకొని వసూళ్లు చేస్తున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కట్టమంచి చెరువు పరిశీలన

జిల్లా కేంద్రంలోని కట్టమంచి చెరువులో పూడిక తీత పనుల పేరిట భారీ ఎత్తున దోపిడీ జరుగుతోందని విజయానందరెడ్డి విమర్శించారు. శనివారం క్షేత్రస్థాయిలో చెరువు వద్ద జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను విజయానందరెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు కరుణాకరరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిలకు చూపించి సమస్యను తెలియజేశారు. రోజు లారీ, టిప్పర్లతో వందలాది లోడ్‌లు ఇటుక బట్టీలకు, గృహ, లే అవుట్ల నిర్మాణాలకు ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారన్నారు. వీటిపై మీడియాలో కథనాలు వచ్చినా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నరన్నారు. ఆయకట్టు సామర్థ్యం, జలవనరులశాఖ వారు ఇచ్చిన అనుమతి కంటే ఎక్కువగా మట్టి తరలిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో వర్షాలకు, తుపాను, ఇతర కారణాలకు చెరువు కట్ట తెగిపోతే కట్టమంచి కొట్టుకుపోతుందని అభిప్రాయపడ్డారు. రోజు వందలాది లోడ్‌లు మట్టి తవ్వుతున్నారన్నారు. దీని ద్వారా ఎమ్మెల్యేకు లక్షల్లో ఆదాయం వస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మొదలియార్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సూర్యప్రతాప్‌రెడ్డి, హరీషారెడ్డి, అంజలిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మురళీరెడ్డి, రాజేష్, వెంకట్‌రెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, సుగుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



చెరువులో జేసీబీ సాయంతో టిప్పర్లకు అక్రమంగా తరలుతున్న ఇసుక



అరెస్టు అయిన కార్యకర్తలను పరామర్శించడానికి జైలుకు వస్తున్న కరుణాకర రెడ్డి, నారాయణస్వామి, విజయానందరెడ్డి

6 నుంచి వేణుగోపాలస్వామి తెప్పోత్సవాలు



తెప్పోత్సవానికి ముస్తాబు అయిన వేణుగోపాలస్వామి ఆలయ పుష్కరిణి

కార్వేటినగరం : ఈనెల 6 నుంచి టీటీడీ ఆధ్వర్యంలో పట్టణంలోని వేణుగోపాల స్వామి తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ అధికారి మాట్లాడుతూ.. 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెప్పోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

కార్యక్రమాలు ఇలా..

- 6వ తేదీ బుధవారం కోదండరామ స్వామివారికి స్నపన తిరుమంజనం, రాత్రి 6.30 గంటల నుంచి 8 గంటల వరకు స్కంధ పుష్కరిణిలో సీతా, లక్ష్మణ సమేత శ్రీ కోదండరామ స్వామి వారు తెప్పపై విహారం
- 7వ తేదీ గురువారం రాత్రి 6.30 నుంచి 8 గంటలకు తెప్పోత్సవం ఉంటుందని, ఉభయ దేవేరులతో స్వామి విహారం.
- 8వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెప్పోత్సవాల్లో ఆఖరి రోజు స్వామివారు 9 చుట్లు విహారం.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES: TIRUPATI
(AUTONOMOUS)
(Accredited by NAAC in "A" grade, All Eligible UG Programs Accredited by NBA, New Delhi)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati - 517 520, Chittoor (A.P)
APEAPCET/ECET/ICET/PGECET COUNSELING CODE : AITT
CATEGORY- B SEATS ADMISSIONS -2025-26
A few seats are available in 1st year B.Tech. / M. Tech. / MBA / MCA under Management Quota at this Institute.
B.Tech Courses: CSE, AIML, AIDS, CSE(Data Science), CSE (Cyber Security), CSIT, ECE, EEE, Mech Engg. and Civil Engg.
Eligible and interested candidates can approach the College office immediately along with relevant certificates. For details Contact : 9701591084.
Date: 02-08-2025
PRINCIPAL

కాణిపాకం అన్నదాన ట్రస్టుకు విరాళాలు



నగదు విరాళం అందజేస్తున్న తిరుపతికి చెందిన దాత

కాణిపాకం : కాణిపాకంలోని వరసిద్ధివినాయక స్వామి దేవస్థాన నిత్య అన్నదాన ట్రస్టుకు శనివారం ఇద్దరు దాతలు నగదు విరాళం చేశారు. బెంగుళూరుకు చెందిన వెంకట దినకర్ రూ. లక్ష విరాళంగా ఇచ్చారు. అలాగే తిరుపతికి చెందిన తోట శ్రీహరి రూ. 2 లక్షలు విరాళంగా అందజేశారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనభాగ్యం కల్పించి ప్రసాదం అందజేశారు.

అదనపు లోడ్ రాయితీ గడువు పొడిగింపు

చిత్తూరు కార్పొరేషన్ : గృహ వినియోగదారులకు అదనపులోడ్‌పై ఇస్తున్న రాయితీ గడువును పొడిగించారని ట్రాన్స్‌కో ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. గతంలో జూన్ 30 వరకు స్వచ్ఛందంగా అదనపు లోడ్ క్రమబద్ధీకరించుకునే సర్వీసులకు గడువు ఉండేదన్నారు. ప్రస్తుతం ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు గృహ సర్వీసుదారులు కిలోవాట్‌పై 50 శాతం రాయితీతో పైకం చెల్లించే విధంగా అవకాశం కల్పించారన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి సిటీ: జవహర్ నవోదయ విద్యాలయలో 2026 -2027 విద్యా సంవత్సరానికి సంబంధించి 9వ, 11వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 2025-2026 విద్యా సంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతిలోనూ, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 11వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. దరఖాస్తుల సమర్పించడానికి సెప్టెంబర్ 23 వతేదీ చివరి రోజు అని తెలిపారు. మరిన్ని వివరాలకు 8688888802, 9399976999 నంబర్లలో కానీ వరదరాజనగర్‌లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్ష సమాచార కేంద్రంను సంప్రదించాలని కోరారు.

సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా పరిషత్‌లో భద్రత అంశాలపై సమావేశం
- పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, బ్యాంక్ మేనేజర్లు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యాలయాల్లో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా అత్యవసర నంబర్లను ప్రదర్శించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యాలయాల భద్రతపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకింగ్ వ్యవస్థపై నిరంతరం పెరుగుతున్న సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ దాడుల నేపథ్యంలో బ్యాంకర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈకేవైసీ ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. సైబర్ మోసాల పై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసాలు జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు తెలిసేలా అంతర్గత లింకింగ్ మెకానిజం ఉండాలన్నారు. ఇంటర్‌నెట్, బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలపై ఏఐ ఆధారిత మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలన్నారు. డ్యూయల్ ఆథరైజేషన్ విధానం తప్పనిసరిగా పాటించాలన్నారు. నెలకు కనీసం ఒకసారి సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ.. బ్యాంకులు, ఏటీఎంల వద్ద గరిష్ఠ భద్రత ముఖ్యమన్నారు. నిబంధనలను అనుసరించి భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. బ్యాంకులు, ఏటీఎం ల వద్ద 24 గంటల పాటు ఆయుధాలతో ఉన్న భద్రతా సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. రాత్రి వేళల్లో అధిక ప్రమాదం ఉన్న శాఖల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. గార్డులు రొటేషన్ విధానంలో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకుల వద్ద అలారాలను పోలీస్ స్టేషన్, భద్రతా సంస్థలతో అనుసంధానం చేయాలన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్, ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, డీఎస్పీలు ప్రభాకర్, పార్థసారధి,జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల మేనేజర్లు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెవెన్యూ, పోలీసు శాఖల తనిఖీల్లో గుర్తించిన లోపాలు

- కొన్ని బ్యాంకుల్లో ముందు, వెనుక భాగాల్లో సీసీటీవీ పర్యవేక్షణ లేకపోవడం. ఫైర్ అలారమ్ వ్యవస్థ లేకపోవడం. ఉన్నా పనిచేయకపోవడం. ఆధునిక సీసీటీవీలు కాకుండా పాత రకాల కెమెరాలు ఉండటం. అలారమ్ సిస్టమ్ పనిచేయకపోవడం వంటివి గుర్తించినట్లు తెలిపారు.
- జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ తక్షణమే భద్రతా లోపాలను సరిదిద్దాలి.
- నెలకు కనీసం ఒకసారి ఇంటర్నల్ సెక్యూరిటీ రివ్యూలు నిర్వహించాలి.
- అన్ని శాఖలు పోలీసు శాఖకు భద్రతా అంశాల్లో పూర్తి సహకారం అందించాలి.
- సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి.

అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 మంది ఓటర్లు దాటిన ప్రాంతాల్లో అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్వో మోహన్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అదనపు పోలింగ్ కేంద్రాల కసరత్తు పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. అభ్యంతరాల పరిష్కారంలో రాష్ట్రంలో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1776 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. 1200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలను విడగొట్టి అదనంగా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధంగా జిల్లాలో కొత్తగా 1974 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. జిల్లాలో ఎప్పటికప్పుడు ఓటర్ జాబితాలో నమోదయ్యే అభ్యంతరాలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో చిత్తూరు ఆర్‌డీవో శ్రీనివాసులు, నగరి ఈఆర్వో అనుపమ, పలు నియోజకవర్గాల ఈఆర్వోలు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మొగిలిలో 'కుంకీ' ఏనుగులు

బంగారుపాళెం : పలమనేరు మండలంలోని ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంప్‌లో ఉన్న మూడు కుంకీ ఏనుగులను అధికారులు శుక్రవారం రాత్రి బంగారుపాళెం మండలంలోని మొగిలి గ్రామానికి తీసుకువచ్చారు. రైతు శ్రీరాములు రెడ్డి మామిడితోటలో కుంకీ ఏనుగులకు బస ఏర్పాటు చేశారు. దేవరకొండ సమీపంలోని కౌండిన్య అటవీ ప్రాంతం నుంచి పంటపొలాలపై ఏనుగుల దాడులను నివారించేందుకు వీటిని తీసుకువచ్చినట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. సుమారు మూడు నెలలుగా క్యాంపుకే పరిమితమైన కుంకీ ఏనుగులను శిక్షణ తరువాత ఏనుగుల కట్టడికి రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. వారం రోజుల పాటు మొగిలి కౌండిన్య అటవీ సరిహద్దు ప్రాంతంలో కుంకీ ఏనుగులు ఉండే అవకాశం ఉంది. కుంకీ ఏనుగులతో పాటు వాటి సంరక్షకులు, ట్రాకర్లు, అటవీశాఖ సిబ్బంది ఈ ప్రత్యేక క్యాంపులో ఏనుగులను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

రేపు జిల్లాకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ 4న జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ తెలిపారు. శనివారం కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి పర్యటనకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన 4వ తేదీన ఉదయం 9 గంటలకు కార్వేటినగరం మండలం పసలవానిమిట్ట గ్రామంలో ఆలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం 10.50 గంటల నుంచి 11.15 గంటల వరకు పాలసముద్రంలో నిర్మించిన నూతన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభిస్తారన్నారు. 12 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాలసముద్రం ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం 1.10 గంటలకు పాలసముద్రం నుంచి బయలుదేరి తిరుపతికి వెళ్తారని కలెక్టర్ వెల్లడించారు.

రాజనాల బండ.. న్యాయానికి అండ

– 50 గ్రాముల బంగారు నగలు అప్పగింత



అర్చకుడి నుంచి నగలు, నగదును అందుకొంటున్న బాధితులు భాస్కర్ దంపతులు

చౌడేపల్లె : సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ ప్రసన్నాంజనేయ స్వామి పేరు చెప్పి దేవుడి మహిమ చెప్పగా చోరీ చేశామని నేరం అంగీకరించి సుమారు 50 గ్రాముల బంగారు నగలు ఇచ్చేశారని భక్తులు శనివారం తెలిపారు. బాధితులు భాస్కర్, వేదవతి దంపతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఐరాల మండలం పోతపోల ఇండలకు చెందిన భాస్కర్, వేదవతి దంపతుల ఇంట్లో రెండు నెలల క్రితం చోరీ జరిగింది. బీరువాలోని 50 గ్రాముల బంగారు, నగదు రూ.10 వేలు చోరీ అయ్యాయి. పెద్ద మనుషుల చేత పంచాయితీ నిర్వహించి రాజనాల బండలో ప్రమాణం చేయాలని తీర్మానించారు. 2వ తేదీ శనివారం ప్రమాణం చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం ఇంటికొక మనిషి రాజనాల బండకు ప్రమాణం చేయడానికి బయలుదేరాల్సి ఉండగా నేరం తామే చేశామని అంగీకరించి నగలు తెచ్చి ఇవ్వడంతో బాధితులు పెద్దమనుషులకు నగల విషయాన్ని తెలిపి కుటుంబ సభ్యులతో ఆలయం వద్దకు చేరుకొని పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి వారు

సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాలబండలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాసపు రెండవ శనివారం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఏటా శ్రావణ మాసం చివరి శనివారం, ఆదివారం రోజున వైభవంగా 13 మూడు గ్రామాల ప్రజలు రాజనాలబండలో ఉట్లొత్సవం, తిరుణాల నిర్వహించనున్నారు.

కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు

– వెనుక నుంచి ఢీకొన్న లారీ



కంటైనర్ కిందకు దూసుకుపోయిన కారు

బంగారుపాళెం : మండలంలోని మొగిలి ఘాట్ వద్ద శనివారం చెన్నై-బెంగుళూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. నెల్లూరుకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి అతడి భార్య మంజుల, సోదరుడి కుమారుడు సంగీత్‌రెడ్డి బెంగుళూరులో శుక్రవారం బంధువుల ఇంటిలో జరిగిన శుభ కార్యానికి వెళ్లారు. శనివారం ఉదయం 8 గంటలకు బెంగళూరు నుంచి నెల్లూరుకు కారులో బయలుదేరారు. మార్గ మధ్యలో మొగిలి ఘాట్‌లోని దొరచెరువు వద్ద కారును వెనుక నుంచి లారీ ఢీకొనడంతో ముందు పోతున్న కంటైనర్ కిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ వాహనంతో చికిత్స నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చంద్రశేఖర్‌రెడ్డి, మంజులను మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



రోడ్డుపై ధర్నా చేస్తున్న విద్యార్థులు

యాదమరి: రద్దయిన బస్సును పునరుద్ధరించాలని కోరుతూ విద్యార్థులు, రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని తెల్లరాళ్ల పల్లి పంచాయతీ గొందివాళ్లవూరుకు గతంలో రోజూ ఉదయం, సాయంత్రం ఆర్టీసీ బస్సు సదుపాయం ఉంది. దీంతో చదువుకోవడానికి విద్యార్థులు, పంటలను విక్రయించుకోవడానికి రైతులు చిత్తూరుకు రాకపోకలు సాగించేవారు. అయితే ఈ విద్యాసంవత్సరం మొదలైనప్పటి నుంచి సరైన ఆక్యుపెన్సీ లేకపోవడంతో ఆర్‌టీసీ అధికారులు బస్సు సేవలను రద్దు చేశారు. దీంతో అప్పటినుంచి విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రద్దయిన బస్సును పునరుద్ధరించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులు పలుమార్లు ఆర్‌టీసీ అధికారులను కలిసి విన్నవించారు. అయితే వారు స్పందించకపోవడంతో శనివారం ఉదయం పత్రపల్లి క్రాస్ వద్ద గొందివాళ్లవూరు, పత్రపల్లి, కొలనంపల్లి, పెరగాండ్లపల్లి గ్రామాలవాసులు ధర్నాకు దిగారు. దీంతో రోడ్డుపై దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సమాచారం అందుకున్న ఆర్‌టీసీ అధికారులు రద్దయిన బస్సును పునరుద్ధరిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
చిత్తూరు మెయిన్ బ్రాంచ్ - 00825, చిత్తూరు, చిత్తూరు జిల్లా.

స్వాధీనం చేసుకున్న వాహనాల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

మా ఋణగ్రహీతల క్రింద పేర్కొన్న వాహనాలు "అవి ఉన్న చోటనే ఉన్నట్లుగా" ఇ-వేలం పద్ధతిలో అమ్మకం కోసం ఇ-కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి ఈ వాహనాలకు బ్యాంకు నిధులు సమకూర్చింది మరియు ఋణగ్రహీతలు వాయిదాలు (EMI) లు చెల్లించడంలో విఫలం అయినందున బ్యాంకు ఆ వాహనాలను స్వాధీనం చేసుకుంది మరియు వాటిని తేదీ.18-08-2025 న ఇ-వేలం పద్ధతిలో వేలం వేస్తున్నారు.

క్ర. సెం.	ఋణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నెం.	వాహనం నెం./ రిజిస్ట్రేషన్ నెం./ మోడల్ వివరాలు	రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల మొత్తం
1)	శ్రీ కుప్పల చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి: కె.వీరన్న రెడ్డి (లేటు), డి.నెం:9-23-ఎస్1-119, పొర్ల స్ట్రీట్, గాంధీ రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా-517501. లోన్ ఎ.సి. నెం. 39021835653	Registration No: AP39TH3319 EngineNo: TBK4G70032. Chassis No.MA1RY2TBKK3G88282. Vehicle Class: Goods Carriage-LMV Makers Name: Mahindra & Mahindra Ltd Makers Classification: BOLERO CAMPER GOLD VX 2WD PS Mfg Year:07/2019 Body Type : HARD TOP Colour : JAVA BROWN Fuel Used: Diesel	రిజర్వు ధర: రూ.2,66,500/- + 18% GST; ధరావత్తు: రూ.26,650/-; బిడ్ పెంపుదల: రూ.1,000/-

వేలం తేది: 18.08.2025, సమయం: మధ్యాహ్నం 03:00 - 04:00 గం.

నియమ నిబంధనలు : 1) వాహనము రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు.
2) విజేత బిడ్డర్ అమ్మకపు మొత్తంలో 15% తక్షణమే జమ చేయాలి, మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం జరిగిన 7 రోజులలోపు చెల్లించాలి. ఒకవేళ చెల్లింపులో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు అప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది.
3) వేలంను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు.
4) గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. వాహనాన్ని గెలుపొందిన బిడ్డరుకు మాత్రమే అప్పగించబడును మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే పేరు మార్చబడును.
5) వాహనాల పార్కింగ్ యార్డ్ అద్దెను గెలుపొందిన బిడ్డరు తప్పనిసరిగా చెల్లించవలెను.
6) పైన పేర్కొన్న ఆస్తి యొక్క ఇ-వేలంలో పాల్గొనడానికి, సంభావ్య బిడ్డర్లందరూ వేలం తేదీకి మూడు రోజుల ముందు https://ebkray.in/baanknet.com - బిడ్డర్ రిజిస్ట్రేషన్ (లేదా బ్రౌజర్‌లో https://ebkray.in/baankenet.com/eauction-psb/x-login అనే URLను టైప్ చేయడం ద్వారా తమను తాము నమోదు చేసుకోవాలి.
7) వేలం నిర్వహించబడే ప్రక్రియ ప్రవాహాన్ని తెలుసుకోవడానికి, ఆసక్తి గల కొనుగోలుదారులు "బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్" విభాగంలో అందించిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించబడింది.
8) అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి వెబ్‌సైట్ URL: https://ebkray.in లేదా baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి. అక్కడ వేలం తేదీని "అన్ని"గా, బ్యాంకును "SBI బ్యాంక్"గా ఎంచుకుని, నిబంధనలు మరియు షరతులను అంగీకరించి శోధించండి.
9) తదుపరి వివరాల కోసం దయచేసి 1) అధీకృత అధికారి: సందీప్ పసుపులేటి, ఫోన్ నెం. 98499 26531, 2) జె. పకీరయ్య - రికవరీ ఏజెంట్: ఫోన్ నెం. 80080 72081 (బ్యాంకు పని వేళల్లో) అధికారులను సంప్రదించండి.
10) ఆసక్తిగల కొనుగోలుదారు సంబంధిత అధికారి నుండి ముందస్తు అనుమతితో ఏదైనా బ్యాంకింగ్ రోజున వాహనాలను తనిఖీ చేయవచ్చు.

తేది: 02.08.2025, ప్రదేశం: చిత్తూరు — సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

సోపుల పేరుతో బురిడీ



బాధితుడికి విక్రయించిన సోపులు, రసీదులు

గంగవరం : నాసిరకం సోపులతో గ్రామాల్లో సంచరించే ఓ అజ్ఞాత వ్యక్తి సోపులు కొంటే బహుమతి గ్యారెంటీ అంటూ ప్రజలను నమ్మించాడు. మూడు సోపులు కొంటే ఏదో ఒకటి గిఫ్ట్ లభిస్తుందనే మాటలకు ఓ వ్యక్తి మోసపోయాడు. కేటుగాడి వద్ద సోపులు కొని రూ. 10 వేలు పోగొట్టుకున్న సంఘటన మండలంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని గోవిందశెట్టిపల్లి గ్రామానికి చెందిన బాధితుడు మురళి తెలిపిన వివరాల మేరకు.. గతనెల 24వ తేదీన బెంగళూరుకి చెందిన ఓ కంపెనీ పేరిట ఆ గ్రామంలో సోపులు విక్రయిస్తున్న నకిలీ కేటుగాడి వద్ద మూడు సోపులు కొన్నట్టు తెలిపారు. ఒక సోపు కవర్‌లో ఏకంగా బైక్ ప్రైజ్ కొట్టడంతో రిజిస్ట్రేషన్ ఖర్చులకు రూ.10 వేలు ముందుగా చెల్లించాలని చెప్పాడన్నారు. డబ్బు చెల్లిస్తే బైక్‌ను రిజిస్ట్రేషన్‌తో సహా ఈనెల 1వ తేదీన అందజేస్తానని చెప్పడంతో మాయమాటలకు నమ్మి నగదు చెల్లించి మోసపోయాడు. అనంతరం తన వద్ద డబ్బు తీసుకుని వెళ్లిన వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అదృశ్యమయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బాధితుడు గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

బంగారుపాళెం : అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలోని తంబుగానిపల్లెలో చోటు చేసుకుందని సీఐ శ్రీనివాసులు తెలిపారు. గ్రామానికి చెందిన సురేంద్రనాయుడు కుమారుడు మధుసూదన్‌నాయుడు(37) పశువుల కొనుగోలు, షెడ్డు నిర్మించుకునేందుకు సుమారు రూ.35 లక్షల వరకు అప్పు చేసినట్లు తెలిపారు. ఆ అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై గ్రామ సమీపంలో మామిడి తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య మహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఎస్వీయూలో బీటెక్ (స్వీడన్) ప్రవేశాలకు ఆహ్వానం

తిరుపతి సిటీ : ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ (స్వీడన్) కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం- స్వీడన్‌లోని 'బ్లెకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'తో జరిగిన పరస్పర అంగీకార ఒప్పందం ప్రకారం ఎస్వీయూ బీటెక్ నాలుగేళ్ల కోర్సు కొనసాగుతోందని తెలిపారు. అయితే ఈ ప్రోగ్రాం మూడేళ్లు ఎస్వీయూలో, ఒక సంవత్సరం స్వీడన్‌లోని బెక్లింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో విద్యార్థులు చదవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కావున 2025-26 విద్యా సంవత్సరానికి ఈ ప్రోగ్రాంలో చేరదలచిన విద్యార్థులు ఈనెల 4 వ తేదీ నుంచి 14 వతేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్ల విభాగం ద్వారా ఆసక్తిగల విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు



తిరుమల: తిరుమల క్యూకాంప్లెక్స్‌లో 12 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 75,303 మంది స్వామివారిని దర్శించుకోగా 27,166 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.99 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 15 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలో వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

నేడు సిరివెన్నెల సాహితీ వైభవం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): ప్రఖ్యాత సినీ గీత రచయిత పద్మశ్రీ సిరివెన్నెల సీతారామ శాస్త్రిపై సిరివెన్నెల సాహితీ వైభవంను నిర్వహిస్తున్నట్లు భారతీయ తెలుగు రచయితల సమాఖ్య వ్యవస్థాపకులు మద్రిపూడి దేవేంద్రరావు తెలిపారు. చిత్తూరు నగరం ఓటికే రోడ్డులోని రెడ్డిభవన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కవితార్చన, గీతాలాపన ఉంటుందన్నారు. అనంతరం 50 మందికి సిరివెన్నెల ఇత్మీయ జాతీయ పురస్కారాలు-2025ను ప్రదానం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవాలపై సమీక్ష రేపు

కాణిపాకం: కాణిపాకంలో ఆగస్టు 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శ్రీవరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవంపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఈవో పెంచల కిషోర్ తెలిపారు. సమావేశానికి కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే మురళీ మోహన్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

VOCATIONAL COURSES
■ తిరుపతిలోని Dr. VBR ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 10th పాస్ అయిన వాళ్ళకి ఒకేషనల్ కోర్సులు ANM/MPHW-F (నర్సింగ్)/MLT/వెటర్నరీ/డైరీ సైన్స్/అగ్రికల్చర్ సీట్లు Inter BiPC తో కలవు & ఇంటర్ పాస్ అయిన వాళ్ళకి B.Sc (నర్సింగ్), BPT, B.Sc MLT, GNM డిప్లొమా పారా మెడికల్ కోర్సులు కూడా కలవు. ✆ 81250 40004.

Real Estate

FLATS FOR SALE
■ Amaravathi Appt, Mangalam Road, Tirupati North Face, 1,527 Sqft, 2BHK, Car Parking Flat for sale. ✆ 8639065804, 9885163239.

■ తిరుపతి, అవిలాల ధనలక్ష్మి నగర్‌లో కలశం బిల్డింగ్ దగ్గర Sai Udayagiri అపార్ట్‌మెంట్‌లో 1998 Sqft East Facing 3BHK Flats అమ్మబడును.Ready to Occupy. 9493859332.

HOUSE FOR SALE
■ రేణిగుంట(M), కరకంబాడి(విలేజ్)అమరరాజా ఫ్యాక్టరీ దగ్గరలో గల తారక రామానగర్‌లో ప్లాట్ నెం.159, 24 అంకణాలలో కట్టిన రేకుల ఇంటితో సహా అమ్మబడును. 79934 36425.

LAND FOR SALE
■ LAND FOR SALE: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 కిలోమీటర్లు, చెన్నై రోడ్. సంప్ర: 9444174822, 9840037133

PLOT FOR SALE
■ నేషనల్ హైవే IIT దగ్గర అంతరిక్ష పరిశోధన కేంద్ర అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ప్రక్కన ఫామ్ ల్యాండ్ 52 ఎకరాలలో ఎర్రచందనం చెట్లతో పైవల్ అప్రూవ్ ప్లాట్లు ✆ 9502774175, 7995992114

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు

TOLET
■ తిరుపతి కలెక్టర్ కార్యాలయం దగ్గర 2 అంతస్తులు అపార్ట్‌మెంట్ హోంస్టే కు బాడుగకు ఇవ్వబడును. 1 BHK-2, 2BHK-2, 3BHK-2, సంప్రదించండి సెల్: 90109 42318, 89185 19778.

■ 1821 Sqft on each Floor, 1st, 2nd, 3rd Floors, Total 5463 Sqft forRent with car parking, lift facilities available in Royal Nagar, Tirupati ✆ 8886667887, 9642766788

■ తిరుపతిలో ఇల్లు బాడుగకు వివాహ భోజనంబు హోటల్ దగ్గర చిన్న మరియు మంచి కుటుంబాలకు రూ.8500 లకే Ph: 9177282549

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact 9705444178 9951602970

Services

కంప్యూటర్స్ -ల్యాప్‌టాప్స్
■ కొత్త కంప్యూటర్లు 22 వేల-28 వేల వరకు UPS ఫ్రీ. ఒక సం. వారంటీతో సెకండ్స్ కంప్యూటర్లు 8-19 వేల వరకు, సెకండ్స్ ల్యాప్‌టాప్స్ 10-25 వేల వరకు 3 నెలల వారంటీతో, పాతవి అప్‌గ్రేడ్ ఎక్స్ఛేంజి, సర్వీసింగ్ చేయబడును.S.V.కంప్యూటర్స్,తిరుపతి, 8331857429.(ఉద్యోగస్తులకు50%ఇన్‌స్టాల్‌మెంట్)

FACTORY FOR SALE
■ A.P. జగ్గయ్యపేట బైపాస్ రోడ్డులో రన్నింగ్ కండీషన్‌లో ఉన్న CRAFT పేపర్ మిల్లు 12 కోట్లకు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు ✆ 98482 75523

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

HEALTH CARE

CARDIOLOGY
■ డా॥ సి.వెంకటరమణ, M.D, D.M (కార్డియాలజీ), ప్రముఖ గుండె వైద్య నిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స, 2D ఎకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్, ఆంజియోప్లాస్టీ, వెంటిలేటర్ సదుపాయం, APSPDCL, Govt. ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర: వెంకటరమణ గుండె & మెటర్నిటీ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, ✆ 0877 - 2258183, 9490109100.

CHEST PHYSICIAN
■ డా॥ S.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు, 24 గం. అత్యవసర కేసులు, రీయంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, DBR రోడ్డు, నారాయణ కాలేజ్ వెనుక, తిరుపతి, సంప్రదించండి ✆ 0877 2254208, 74161 10259.

సినిమా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

DIAGNOSTIC CENTRE
■ మోడల్ డయాగ్నొస్టిక్స్ సెంటర్, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, తిరుపతి. అన్ని రకాల మాస్టర్స్ హెల్త్ చెకప్, డయాబెటిక్ ప్యాకేజీలు, థైరాయిడ్, లివర్, కిడ్నీ, రక్త, మూత్ర పరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ,అల్ట్రాసౌండ్ స్కాన్, బయాప్సీ, డయాబెటిక్ ఫుట్‌పరీక్షలు చేయబడును. సంప్రదించండి సెల్: 9666138962.

EYE CARE CENTRE
■ Dr.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph). Dr. I.Thanusha M.S (Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Road, Tirupathi, కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు, ఆపరేషన్లు & జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. (Govt. Emp'sకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్,ఇన్సూరెన్స్& (EHS), ఆరోగ్యశ్రీ, ✆ 2280488, 9849012366, Time: 9.30A.M-9.00 P.M.

NEUROLOGIST
■ Dr. K.నిరంజన్ బాబు, M.D, (Med)., DM (న్యూరో), I.C.U (24 గం.) పక్షవాతం, స్ట్రోక్, ఫిట్స్,తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ,నడుము, కండరాల నొప్పులు. సంప్ర: సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBRహాస్పిటల్ వెనుక, తిరుపతి, సంప్రదించండి సెల్: 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు, M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, వెంకటరమణ హాస్పిటల్ ప్రక్కన,తిరుపతి, 0877-2250600,9949916060.

TOURS & TRAVELS
■ కొల్హాపూర్, షిర్డీ పండరిపురం ముంబై. 3 జ్యోతిర్లింగాలు. తేది 24.10.25, 6 రోజులు 13,000/- (రైలు, భోజనం, Ac బస్సు+ Ac రూం) కె.వాసు, నెల్లూరు. 9491340504

Wanted
■ శ్రీనిధి డైరీ సేల్స్ ఆఫీస్, తిరుపతి వారికి కింద తెలిపినవారు కావలెను. మిల్క్ పార్లర్ నందు పాలు పాల పదార్థాలు సేల్స్ చేయుటకు డిగ్రీ పాస్/ఫెయిల్ వారు కావలెను. జీతం: 15వేలు - 20వేలు, Age: 30సం. లోపల పురుష అభ్యర్థులు మాత్రమే & ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేయుటకు డిగ్రీ పాసై డైరీ అనుభవం కలవారు కావలెను. Sal: 25వేలు పైన, పై రెండింటికి టెన్త్ ఒరిజినల్ మార్క్ లిస్ట్‌తో సంప్ర: 9704006865, 9441151651.

■ తిరుచానూరు & కొరమేనుగుంట లోని ప్రముఖ దంత వైద్యశాలకి లేడీ రిసెప్షనిస్ట్ కం అటెండర్ కావలెను. Qul: ఇంటర్ / డిగ్రీ, Contact Cell: 8247350049, 9985777317.

■ తిరుపతిలో ప్రముఖ ఆటో షోరూంలో పనిచేయుటకు సేల్స్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, బ్యాక్ ఆఫీస్, టెక్నీషియన్స్, సర్వీస్ హెల్పర్స్ కావలెను. సంప్ర: 99659 34694, 74860 23990.

■ తిరుపతి, ఎయిర్ బైపాస్ రోడ్‌లో గల ప్రముఖ వస్త్ర దుకాణం నందు పనిచేయుటకు అనుభవం గల Sales Woman & Sales Boys కావలెను. 9966771121.

■ స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం (VJA) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు 10th ఆపై చదివి, Age: 20-30 కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో+వ+జీ: 18-20 వేలు. ఏజెంట్ల కమీషన్: 5000 ✆ 9959031122, 9676901122

■ Work from home మా కంపెనీ అడ్వర్టైజ్మెంట్లు మీ మొబైల్ ద్వారా పార్ట్ టైం పంపుటకు స్త్రీ/పు. కావలెను. వారానికి 3,500. వివరాలకు వాట్సాప్‌లో hi అని మెసేజ్ పెట్టి కాల్ చేయండి 82478 08801

■ కన్సల్టెన్సీ కాదు.VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు.ఫ్రీరూమ్+భోజనం.Hyd.9666253675.

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/మగ/జంట కావలెను. ఫోన్: 9347556162 / 8309615249